# ప్రజా సేవకుడు పుట్టకు పట్టం కట్టాలి



మంథని రూరల్ : వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామగిరి : బేగంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని, నవంబర్ 17: ప్రజా సేవకుడు పుట్ట మధూకర్‌కు నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కోరారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ తరపున పట్టణంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాలుగో వార్డులోని లైన్‌గడ్డ, వ్యవసాయ మార్కెట్ ఏరియా, పాత పెట్రోల్ పంపు చౌరస్తా, గంగాపురి ఏరియాల్లో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పుట్ట శైలజ మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక ప్రభుత్వ పథకాలతో పాటు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు ఆరెపల్లి కుమార్, కుర్ర లింగయ్య, వీకే. రవి, పుట్ట పద్మ, నక్క నాగేంద్ర శంకర్, బత్తుల సత్యనారాయణ, విజయలక్ష్మి, కొట్టే పద్మ, మేడగోని రాజమౌళి గౌడ్ తదితరులున్నారు.

**ప్రజల నుంచి విశేష స్పందన**

పుట్ట శైలజ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. ప్రచారానికి ఆయా వార్డుల్లోని ప్రజలు తాము సైతం మీ వెంటే అంటూ స్వచ్ఛందంగా ముందుకు సాగుతున్నారు. గంగాపురిలో ప్రచారానికి వచ్చిన శైలజకు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. నాగలిని బహుకరించి సన్మానించారు. గంగాపురిలో పరదల తయారీ షాపులో ఆమె మిషన్‌పై పరదాలు కుట్టారు.



మంథని : గంగాపురిలో పుట్ట శైలజకు పూలు చల్లుతూ స్వాగతం పలుకుతున్న ప్రజలు

**పుట్ట మధూకర్‌ను ఆశీర్వదించండి**

మంథని రూరల్, నవంబర్ 17: మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదించాలని పార్టీ మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ కోరారు. మండలంలోని దంతాలపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎరుకల గణేష్, నల్లి సతీష్, జోగుల వినోద్, ఎరుకల రాజవర్ధన్, ఎరుకల మధునయ్య పాల్గొన్నారు.

**గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం**

రామగిరి, నవంబర్ 17 : మండలంలోని బేగంపేట, సెంటినరీకాలనీలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకుంది. బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్, టీబీజీకేఎస్, మహిళలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర రాజేందర్, శంకర్ గౌడ్, వినయ్‌సాగర్ గౌడ్, ఉదారి సదానందం ముదిరాజ్, కొట్టె ప్రభాకర్, బందారపు రాజు, కోండ్ర సంజీవ్, బుగ్గ కోమురయ్య, పిడుగు సతీశ్ యాదవ్, అంకతి శంకర్, గోవిందుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం, నవంబర్ 17 : మండలంలోని పారుపల్లిలో మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరారు.

# రేపు సెంటినరీకాలనీకి ఎమ్మెల్సీ కవిత రాక



సెంటినరీకాలనీలో బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ

రామగిరి, నవంబర్ 17: ఈనెల 19న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రామగిరి మండలం సెంటినరీకాలనీకి రానున్నారు. ఈమేరకు స్థానిక వాణి సెకండరీ పాఠశాలలో నిర్వహించనున్న బహిరంగ సభ స్థలాన్ని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ శుక్రవారం పరిశీలించారు. సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరవేన శారదకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పల్లె ప్రతిమ, అల్లం పద్మ, ధర్మల రాజ సంపత్, నాయకులు జక్కుల దామోదర్, అల్లంకి రామారావు, సంపత్ రెడ్డి, భాస్కర్, ప్రశాంత్ రావు, దేవ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, వేముల రవిశంకర్, సందవేన కుమార్, రెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

## ఓటరు చీటీల పంపిణీ ప్రారంభం

కోల్‌సిటీ, నవంబర్ 17 : రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఓటరు చీటీల పంపిణీని శుక్రవారం ప్రారంభించారు. రామగుండం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ మొదటి ఓటరు చీటీని అందుకున్నారు. అనంతరం ఎన్నికల సిబ్బంది, సీవోలు, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపల్ సిబ్బందికి ఓటరు స్లిప్పుల పంపిణీ బాధ్యతలు అప్పగించారు. ఓటరు స్లిప్‌ల పంపిణీ వేగవంతంగా చేసి త్వరగా ముగించాలని బీఎల్వోలకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయా డివిజన్లలో ఓటరు చీటీల పంపిణీ ప్రక్రియ సజావుగా వేగంగా జరుగుతుందా ? లేదా అని ఏఆర్వో, నగర పాలక కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ తనిఖీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా ఆధారంగా స్లిప్పులను త్వరితగతిన పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి, మెప్మా డీఎంసీ రజనీ ఉన్నారు.



మాట్లాడుతున్న పుట్ట మధూకర్

# కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ చీకట్లే

- శ్రీధర్‌బాబు ప్రజలను ఏనాడూ పట్టించుకోలే
- కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు మేలు
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మహదేవపూర్, నవంబర్ 17 : కాంగ్రెస్ ను నమ్మితే మళ్లీ చీకట్లోనే మగ్గాల్సి వస్తుందని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి,రాపల్లికోట,ఎన్కపల్లి, కిష్టరావుపేట, పెద్దంపేటలో శుక్రవాం ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామగ్రామాన ప్రజలు పుట్ట మధుకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడారు. శ్రీధర్‌బాబు నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. శ్రీధర్‌బాబు కుటుంబం 40 ఏండ్లు అధికారంలో ఉండి నియోజక వర్గంలో చేయలేని అభివృద్ధిని 2014లో తాను ఎమ్మెల్యే గెలిచిన నాలుగేళ్లలోనే చేసి చూపించామన్నారు. అనేక వంతెనలు నిర్మాణం చేపట్టామని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. ఇక్కడ కూడా కాంగ్రెస్ నాయకులు అబద్ధాలతో గద్దెనెక్కాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్రు నాగయ్య, మండల అధ్యక్షుడు ,కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్, సర్పంచ్ శ్రీపబాపు, డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత, కాళేశ్వర ఆలయ ధర్మకర్త దేవేందర్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు స్వప్న, కాళేశ్వర ఆలయ మాజీ చైర్మన్ పోత వెంకటస్వామి, యూత్ మండల అధ్యక్షుడు ఎండీ అలీంఖాన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్కారి ప్రకాశ్, తడకల రమేశ్,శ్రీహరి, కేశవ్, పట్టణ అధ్యక్షుడు రాకేశ్, మహిళా పట్టణ అధ్యక్షురాలు చిలుక సునీత, మాజీ మహిళా మండల అధ్యక్షురాలు అన్నమనేని అరుణ, యూత్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, పవన్, బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న మహిళలు

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

రామగిరి, నవంబర్ 17: రత్నాపూర్ లక్ష్మీనగర్ ప్లాట్స్‌లో శుక్రవారం పలువురు క్రైస్తవులు బీఆర్ఎస్‌లో చేరారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ సమక్షంలో పాస్టర్ సిమాన్ బాబు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ ఈ ఎన్నికల్లో గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాదరబోయిన శారదాకుమార్, సర్పంచ్‌లు పల్లె ప్రతిమ పీవీ రావు, అల్లం పద్మ తిరుపతి, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేసి రవీందర్, బాద్రపు ప్రశాంత్ రావు, ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి, దామెర శ్రీనివాస్, వార్డు సభ్యులు కెక్కర్ల ఉషరాణి, వేగోలపు మల్లయ్య, సందవేన కుమార్, దాసరి మల్లేశ్, కుమార్, ముజీబ్ పాల్గొన్నారు.

# ఈవీఎంల వినియోగంపై శిక్షణ

రామగిరి, నవంబర్ 17: ఈవీఎంల పనితీరును ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ ఎన్నికల సిబ్బందికి సూచించారు. మండలంలోని సెంటినరీకాలనీ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మంథని అసెంబ్లీ నియోజక వర్గంలోని సెక్టోరల్ అధికారులు, ఇతర అధికారులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ సీయూ, బీయూ, వీవీ ప్యాట్లను రెండో దశ ర్యాండమైజేషన్ తర్వాత ఓటింగ్ ప్రక్రియను ఏ విధంగా చేపట్టాలి, బ్యాలెట్ పేపర్ సెట్టింగ్, అడ్రస్ టాగ్స్, సీలింగ్ చేసేందుకు బీయూ, సీయూ, వీవీ ప్యాట్‌లను కనెక్టింగ్ చేసి పరీక్షించే విధానంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు , తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్వో హనుమానాయక్